గంగాదేవి ఆలయం వద్ద యాదవులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

గులాబీ జెండా ఎగురవేస్తాం

- వరంగల్ ఎంపీగా మారెపల్లి సుధీర్‌కుమార్ విజయం ఖాయం
- ప్రజల విశ్వాసం కోల్పోయిన రేవంత్‌రెడ్డి సర్కారు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, మే 5 : పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ గడ్డపై గులాబీ జెండాను మరోసారి ఎగురవేస్తామని, ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ విజయం ఖాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని కడవెండిలో ఆదివారం జరిగిన గంగాదేవి-కాటమరాజు కల్యాణ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అధికారం చేపట్టిన సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయలేదన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్నప్పటికీ ఐదు నెలలైనా అతీగతీ లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ సాగు, తాగునీటి సమస్య ఏర్పడిందని ఎర్రబెల్లి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలో వ్యవసాయం పండుగలా మారిందని గుర్తు చేశారు. రైతుల రూ.2లక్షల పంట రుణాల మాఫీని వచ్చే ఆగస్టు 15లోగా అమలు చేస్తానని చెబుతున్న రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం దేవుళ్లపై ప్రమాణాలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అటకెక్కాయని, కల్యాణలక్ష్మి చెక్కులు బౌన్స్ అవుతున్నాయన్నారు. మహాలక్ష్మి పథకంలో పేద మహిళలకు నెలకు రూ.2500, ఆసరా పింఛన్ల మొత్తాన్ని డబుల్ చేసి ఇస్తామన్న కాంగ్రెస్ నేతల మాటలు గాలిమూటలని విమర్శించారు.

మోసకారి కడియం శ్రీహరి..

కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో తన కూతురు కావ్యతో కలిసి కాంగ్రెస్‌లో చేరారని మాజీ మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీని ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లోనూ బీఆర్ఎస్ ఆధిక్యత ప్రదర్శిస్తుందన్నారు. కార్యక్రమంలో పెద్దగొల్ల సుడిగెల యాదయ్య, సారెగొల్ల తోటకూరి మల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ నక్క రమేశ్, సుడిగెల హనుమంతు, తాటిపల్లి మహేశ్, ఉడుత కుమార్, కావటి మల్లయ్య, కాడబోయిన స్వామి, జిట్టె కొంరయ్య, కొమ్ము నర్సయ్య, అబ్బయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పూజలు

కడవెండిలో ఆదివారం జరిగిన గంగాదేవి- కాటమరాజు కల్యాణోత్సవాలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు యాదవ కుల పెద్దలు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం యశస్వినీరెడ్డి గంగాదేవి అమ్మవారికి పూజలు చేశారు.

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

- బీఆర్ఎస్ భువనగిరి, వరంగల్ ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి
- గ్రామాల్లో ఇంటింటా పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం

నర్మెటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జనగామ రూరల్ : పెద్దపహాడ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నర్మెట, మే 5 : బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ అన్నారు. బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ కారు గుర్తుపై ఓటేయాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ ఉద్యమ నేత కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధిని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమయ్యారని తెలిపారు. రైతుబంధు సాయం కూడా అందరికీ అందలేదన్నారు. రైతుల పంట రుణాల మాఫీ విషయంలో మరోసారి సీఎం రేవంత్‌రెడ్డి మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, ప్రజ్ఞాపురం అంజయ్య, నక్కల రవి, బండి రాంరెడ్డి, బెడుదం సుధాకర్, గోపగోని రవి, ముక్కెర మహేందర్, శ్రీధర్, రాజేశ్, రాజు పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు బండ్లగూడెం, గుమ్మడవెల్లి, జీడికల్, రామచంద్రగూడెంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జయశ్రీ మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తల కష్టార్జితంతో ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు దుంబాల భాస్కర్‌రెడ్డి, ఏదునూరి వీరన్న, మాజీ వైస్ ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, నాయకులు కేమిడి యాదగిరి, కేమిడి వెంకటేశ్, కేమిడి వీరసాయిమల్లేశ్, వీరస్వామి, ఆబిద్, ఎడ్ల రాజు, బెజ్జం చంద్రయ్య పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం విజయం కోసం పార్టీ శ్రేణులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించాయి. మండలంలోని పెద్దపహాడ్‌లో ప్రజలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు గుండ్లపల్లి రవి మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తేనే కేంద్రంతో కొట్లాడి నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు తీసుకొస్తారని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్, బీజేపీని ఓడించాలని ఆయన ప్రజలను కోరారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన మారెపల్లి సుధీర్‌కుమార్‌ను బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు ఆదివారం మండలంలోని కుర్చపల్లిలో విస్తృత ప్రచారం చేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ విజయ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అమలుకు సాధ్యం కానీ హామీలిచ్చిన కాంగ్రెస్, మతతత్వ బీజేపీని ఓడించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో దనియాల రమాదేవి, మేకల మురళి, లోకుట్ల సృజన్, వట్టిపల్లి విజయలక్ష్మి, మంచాల రాజయ్య,రాజిరెడ్డి, పార్నంది రాజు పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : రాష్ట్రానికి బీఆర్ఎస్ శ్రీరామ రక్ష అని పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు పోతారం, అక్కరాజుపల్లి, నర్సాపూర్, అబ్దుల్ నాగారం, బొత్తలపర్రె, సోలిపురం, అంకుషాపుర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక నెరవేర్చడంలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చెన్నూరి ప్రమీల, భూక్యా జూంలాల్ నాయక్, నాయకులు దామెర ప్రభుదాస్, చెన్నూరి సంజీవ, భూస యాదగిరి, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, సిద్ధిని మహిపాల్, వంగ రామరాజు, ముక్కెర బుచ్చిరాజు యాదవ్, నూకల కృష్ణమూర్తి, వంగ బీమయ్య, నేతుల సత్తయ్య, సాయిల్ల రాజు, అంకం రాజారాం, మల్యాల సుధీర్, కాతా టోని పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా మండల కేంద్రంతోపాటు తాటికొండలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, గోదావరి జలాలతో చెరువులు, కుంటలను నింపిన ఉదంతాలను వివరించారు. కాంగ్రెస్ పాలనలో సాగు, తాగునీటి సమస్య నెలకొందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రఘునాథపల్లి మండలం కుర్చపల్లిలో ..

లింగాలఘనపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్ : తాటికొండలో ప్రచారం చేస్తున్న శ్రేణులు

తరిగొప్పుల : అక్కరాజుపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

జనగామలో గుర్తు తెలియని మృతదేహం

జనగామ చౌరస్తా, మే 5 : జనగామ రైల్వేస్టేషన్ జ్యూస్ పాయింట్ వద్ద ఆదివారం గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభించిందని అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డి తెలిపారు. మృతుడి వయసు 70 నుంచి 80 ఏళ్ల మధ్య ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో భద్రపర్చినట్లు తెలిపారు. వివరాలు తెలిసినవారు 8712685260, 8712685032లకు సమాచారం అందించాలన్నారు.

వాగ్దానాలు నెరవేర్చని కాంగ్రెస్

సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి

సింగరాజుపల్లిలో మాట్లాడుతున్న సుందరరాంరెడ్డి

దేవరుప్పుల, మే 5 : ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చని కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని చినమడూరు, సింగరాజుపల్లిలో ఆదివారం నిర్వహించిన పార్టీ సన్నాహక సమావేశాల్లో పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేశ్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు అందాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తాగు, సాగునీరు అందక వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయన్నారు. వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్ రెడ్డి, సింగరాజుపల్లి ఇన్‌చార్జి జోగు సోమనర్సయ్య, ఆయా గ్రామాల అధ్యక్షులు మేకపోతుల నర్సింహులు, జనగామ సంతోష్, మైదం జోగేశ్వర్, వంగ అర్జున్, కత్తుల సోమిరెడ్డి, నవీన్‌నాయక్, మాజీ సర్పంచ్ గోపాల్‌దాస్ మల్లేశ్, ఉపసర్పంచ్ కొండా చినబుచ్చిరెడ్డి, సోమరాజ్, ఎల్లప్ప, వంగ వెంకటేశ్వర్లు, ముసిగుంపుల కృష్ణమూర్తి, మేడ అంజయ్య, దర్శనం రాములు, బీ సోమయ్య పాల్గొన్నారు.

జనగామలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ బండ పద్మాయాదగిరిరెడ్డి

జనగామ చౌరస్తా, మే 5 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జనగామ పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలిసి 30వ వార్డులో ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం చేశారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని ప్రజలను కోరారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ ఓటు అభ్యర్థించారు. మరోవైపు జనగామ, చేర్యాల మున్సిపాలిటీల అభివృద్ధికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కృషితో ప్రత్యేక జీవో ద్వారా రూ.25 కోట్లు మంజూరు చేయించిన విషయాన్ని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, కౌన్సిలర్లు బండ పద్మాయాదగిరిరెడ్డి, వాంకుడోత్ అనిత, దేవరాయ నాగరాజు, కర్రె శ్రీనివాస్, ముస్త్యాల దయాకర్, సమద్, మాజీ కౌన్సిలర్ గజ్జెల నర్సిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పసుల ఏబేల్, పానుగంటి ప్రవీణ్ కుమార్, తిప్పారపు విజయ్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, కన్నారపు వంశీకృష్ణ, పూస రాజు, రమేశ్ పాల్గొన్నారు.

నేటి బీఆర్ఎస్ సమావేశానికి హాజరుకానున్న 'పల్లా'

బచ్చన్నపేట, మే 5 : మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్స్‌లో సోమవారం బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో భువనగిరి ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న క్యామ మల్లేశం విజయం కోసం కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. దీనికి ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. సోమవారం ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, దీనికి గ్రామాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకావాలని చంద్రారెడ్డి కోరారు.

ప్రశాంతంగా 'నీట్'

- జిల్లాలోని రెండు కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ
- 689 మంది విద్యార్థుల హాజరు

పరీక్ష కేంద్రం వద్ద హాల్‌టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

జనగామ చౌరస్తా, మే 5 : ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సైన్స్ విద్యార్థులకు ఆదివారం నిర్వహించిన 'నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రెన్స్ టెస్ట్' (నీట్)-2024 ప్రవేశ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని గీతాంజలి, శాన్‌మారియా హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష సజావుగా జరిగిందని 'నీట్' ప్రవేశ పరీక్ష జనగామ సిటీ కోఆర్డినేటర్, గీతాంజలి హైస్కూల్ ప్రిన్సిపాల్ శిల్పా రుంగ్తా తెలిపారు. ఉదయం 11గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించినట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షకు మొత్తం 702మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 689మంది హాజరైనట్లు తెలిపారు. మరో 13మంది విద్యార్థులు గైర్హాజర్‌కాగా, 98.13హాజరుశాతం నమోదైనట్లు ఆమె వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు 144సెక్షన్‌ను అమలు చేశారు.

సుధీర్‌కుమార్ గెలుపే ధ్యేయం : తాటికొండ

జఫర్‌గఢ్ : తిమ్మాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న రాజయ్య

జఫర్‌గఢ్, మే 5 : వరంగల్ లోక్‌సభ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపూర్, హిమ్మత్‌నగర్, తీగారం, సూరారంలో ఆదివారం బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అనంతరం జఫర్‌గఢ్ శివారు అలియాబాద్‌కు చెందిన కుంటాల రత్నాకర్ మృతి చెందగా వారి కుటుంబాన్ని రాజయ్య పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయమందించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంతో పాటు మల్కాపూర్, పల్లగుట్ట, శ్రీపతిపల్లి, చిన్నపెండ్యాల, లింగంపల్లి, కొండాపూర్, గార్లగండ్లతండా, క్రిష్ణాజిగూడెం, గ్రామాల్లో నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ఓటు వేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జిలు జనగామ యాదగిరి, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, ఉద్దెమారి రాజ్‌కుమార్, కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, మాలోత్ రమేశ్‌నాయక్, గ్రామాల అధ్యక్షులు మాచర్ల స్వామి, బాపురెడ్డి, మాధవరెడ్డి, గాలి ప్రవీణ్, గుంటి బీములు, నారగోని రాజు, మాచర్ల ప్రవీణ్, కుమారస్వామి పాల్గొన్నారు.

మల్కాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎడవెల్లి కృష్ణారెడ్డి

గాలి వాన బీభత్సం..

- పిడుగుపాటుకు యువకుడి దుర్మరణం
- వేర్వేరుచోట్ల పశువులు మృతి
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

అజయ్ (ఫైల్)

రఘునాథపల్లి/దేవరుప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, మే 6 : ఈదురుగాలులతో అకాలవర్షానికి తోడు జిల్లాలో ఆదివారం పలుచోట్ల పిడుగులుపడ్డాయి. ఈ దుర్ఘటనలో ఒకరు వ్యక్తి మృతి చెందగా, మరొకరు అస్వస్థత గురయ్యారు. వేర్వేరుచోట్ల ఆవు, లేగదూడ, గేదె మృతి చెందాయి. వివరాలిలా ఉన్నాయి. రఘునాథపల్లి మండలం కోడూరుకు చెందిన దాసరి అజయ్(24), అతడి తల్లి రేణుక ఆదివారం వ్యవసాయ క్షేత్రం వద్ద ఆవు, లేగదూడను మేపుతున్నారు. ఈ క్రమంలోసాయంత్రం ఈదురుగాలులతో అకాల వర్షం కురిసింది. దీంతో అజయ్ ఆవు, లేగదూడను పశువుల కొట్టం వద్దకు తీసుకొస్తుండగా పిడుగుపడింది. దీంతో అజయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆవు లేగదూడ మృత్యువాతపడ్డాయి. రేణుక అస్వస్థతకు గురైంది. బాధితురాలిని చికిత్స కోసం దవాఖానకు తరలించారు. అజయ్‌కి ఇంకా వివాహం కాలేదు. మృతుడికి తల్లిదండ్రులు, తమ్ముడు ఉన్నారు. ఘటనాస్థలిని పోలీసులు పరిశీలించారు. కంచనపల్లి, గబ్బెట, కోడూరు, కోమల్లలోని కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసింది. మామిడి రైతులకు నష్టం వాటిల్లింది. కంచనపల్లిలో కూరెల్లి నర్సయ్య ఇంటి రేకుల కప్పు గాలికి లేచిపోవడంతో నిలువ నీడ లేకుండా పోయింది. ఇదిలా ఉండగా దేవరుప్పుల మండల కేంద్రంలోని గుడి చెరువు సమీపంలో గోలి కృష్ణారెడ్డి వ్యవసాయ బావి వద్ద పిడుగు పడి గేదె మృతి చెందింది. దీంతో రూ.55వేల నష్టం జరిగిందని బాధితుడు తెలిపారు. కొత్తవాడలో తోటకూరి కొమురయ్య ఇంటి వద్ద ఉన్న వేప చెట్టుపై పిడుగుపడగా ఇంట్లోని మంచం, కరెంటు వైర్లు కాలిపోయాయి. చిప్పర్రాళ్ల బండ తండాలో గాలి దుమారంతో భూక్యా దేవాకు చెందిన ఇంటి పైకప్పు లేచిపోయింది. వర్షానికి ఇంట్లోని బియ్యం, సామగ్రి నీటిపాలైందని మాజీ సర్పంచ్ జరుపుల బాలూనాయక్ తెలిపారు. మరోవైపు మామిడితోటల్లో కాయలు రాలిపోగా, రోడ్ల వెంట చెట్లు కూలాయి. మరోవైపు స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లులో ఆకుల రవీందర్‌కు చెందిన కాడెద్దు పిడుగు పాటుకు గురై మృతి చెందింది. ఓ వైపు సాగునీరు అందక పంటలు ఎండిపోయిన తరుణంలో కాడెద్దు మృతితో రైతు మరింత నష్టపోయాడు. చిల్పూరు మండలం రాజవరానికి చెందిన బోడ హరిలాల్‌కు చెందిన పాడిఆవు పిడుగు పాటుతో మృతి చెందింది. దీంతో రూ.80 వేల నష్టం జరిగిందని మండల పశువైద్యాధికారి డాక్టర్ అన్వేష్ తెలిపారు.

రఘునాథపల్లి : కంచనపల్లిలో లేచిపోయిన నర్సయ్య ఇంటిపై రేకులు

స్టేషన్‌ఘన్‌పూర్ : చాగల్లులో మృతి చెందిన కాడెద్దు వద్ద రోదిస్తున్న రైతు

Form C-1

(For Candidate publish in Newspapers, TV.)

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate**: MALOTH KAVITHA, W/o Bhadrunayak, Aged 44 Years, Resident of H.No.6-1-94/6/D, Kondapally Gopal Rao Nagar, Kankar Boad, Mahabubabad Town, Mahabubabad District, Telangana- 506101.**

Name of political party **: BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election **: General Elections to House of People - 2024.**

Name of Constituency **:16-MAHABUBABAD (ST)**

PARLIAMENTARY CONSTITUENCY, TELANGANA

I, **MALOTH KAVITHA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

SI No.	(A) Pending cases			
	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1)	CC NO.23/2016 SPL. JFCM(PCR) COURT AT WARANGAL	FIR NO.121 OF 2014, Police station: BODRAI GOLLAGUDEM, GUDUR, MAHABUBABAD DIST.	Case is under investigation.	U/S.171(e)(f) 188 R/w. 34 IPC Sec. 127(a) RP Act. It is alleged that the candidate distributed money to voters and violated Model Code of conduct.
2)	Not Applicable	FIR NO.53 OF 2024 Police Station:DUMMUGUDEM, BHADRADI KOTHAGUDEM DISTRICT	Case is under investigation.	U/S.188,171(C) Of IPC. It is alleged that the candidate attended a meeting without prior permission and violated Model Code of conduct.

(B) Details about cases of conviction for criminal offences

SI No.	Name of Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-
2	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-

Sd/-
MALOTH KAVITHA

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.

NTW-323227

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565